సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
శనివారం | 02 డిసెంబర్ 2023 | పేజీలు 8

## తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును సన్మానించిన నియోజకవర్గ ఇన్చార్జి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దంపతులను తిరుమలలో అతిథి గృహంలో నియోజకవర్గం సన్మానించారు. నియోజకవర్గంలో ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయనకు సూచించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతా మేలుకో... ఓటు విలువ తెలుసుకో

- ఓటు నమోదుపై అవగాహన - వేల మందితో భారీ ర్యాలీ, మానవహారం



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్ :** "యువతా మేలుకో.. ఓటు విలువ తెలుసుకో... నీ తలరాత మార్చుకో, నీ ఓటు.. నీ హక్కు, ఓటు వేద్దాం.. దేశ భవిష్యత్తును మారుద్దాం.. అంటూ వేల గొంతులు నినదించారు. జాతీయ జెండాలు రెపరెపలాడిస్తూ చేయి చేయి కలిపి మహా ర్యాలీగా ముందుకు కదిలారు. మానవహారంగా నిలిచారు. ఓటు హక్కు నమోదు చేసుకుంటామని, అర్హులైన వారి చేత ఓటు నమోదు చేయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రత్యేక ఓటు నమోదు హక్కు కార్యక్రమంపై అవగాహనలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ద్విచక్ర వాహన ర్యాలీ, ర్యాలీ, మానవహారం కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. నగరపాలక సంస్థ ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, ఎన్సీసీ విద్యార్థులు, వేల సంఖ్యలో నగరంలోని కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో భాగస్వాములై ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు నమోదు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు,



ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ (%వాఎజుజూ%) "సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటిసారి చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యువత ఓటు హక్కును సద్వినియోగం



చేసుకోవాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ఇంకా ఓటరుగా నమోదు కాని వారికి అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు నమోదు, ఓటు విలువ, సజావుగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టనున్నట్లు జెసీ వివరించారు. ఎక్కువమంది యువత, మహిళలను భాగస్వాములు చేస్తూ ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను నిర్వహించిన కమిషనర్ డా. జె అరుణ, ఆర్డీవో చిన్నయ్య లను అభినందించారు. కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయడం కోసం 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 9వ తేదీ లోపల సంబంధిత పోలింగ్ కేంద్రం బిఎల్వో వద్ద ఫారం -6 పూర్తి చేసి, సరైన ధ్రువపత్రాలు

మిగతా 2 లో

నేడు ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు

### ప్రజాసేవలో...

## మరో రాజన్నలా ఈ రాజేష్



ప్రజాసేవలో డివిజన్ అభివృద్ధిలో పేదలకు అండగా ఉంటూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటూ అందరి చేత ఈ రాజేష్ మరో రాజన్న అని కొనియాడ బడుతున్నాడు డిప్యూటీ మేయర్ నంగి రాజేష్ కుమార్ రెడ్డి. ఆయన గురించి కాస్త లోతుగా వెళ్తే...

సాధారణ కుటుంబం నుంచి రాజకీయవేత్తగా

వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో పేదలకు అండగా

కార్పోరేటర్ గా ప్రత్యేక గుర్తింపు అభివృద్ధితో

చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో చిత్తూరు డిప్యూటీ మేయర్ నంగి రాజేష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వ హించ నున్నారు. ఈ సంద ర్భంగా నగరపాలక సంస్థ పరిధిలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలను నిర్వహించేం దుకు ఆయన అభిమానులు పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా సంబరాలు జరుపనున్నారు. ప్రధానంగా కేక్ కటింగ్ లు అన్నదాన కార్యక్రమాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రాజకీయ వేత్తగా తనకంటూ ప్రజలలో స్థానాన్ని సంపాదించుకున్న వంగి రాజేష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా సంబరాలు అంబరాన్ని తాకేలా చేయాలని ఆయన అభిమానులు ఆ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్**

అతను సాధారణ కుటుంబం నుంచి వచ్చి రాజకీయ వేత్తగా ఎదిగిన గొప్ప రాజనీతిజ్ఞుడు. నంగి రాజేష్ కుమార్ రెడ్డి సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లమాను అందుకొని తన రాజకీయ ప్రస్థానాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలని ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేశాడు. హై స్కూల్ విద్యను అభ్యసిస్తున్నప్పటినుంచి వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే అమితమైన ఇష్టంతో ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయాలలోకి అడుగుపెట్టాడు. ఆయన చేసిన సేవలే పార్టీ ఆయనకు ఉన్నత స్థానాన్ని కల్పించింది. చిత్తూరు లాంటి మహానగరంలో డిప్యూటీ మేయర్ గా ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను

మిగతా 2 లో

### అన్ని నియోజకవర్గాలలో ఈవీఎంలపై

## అవగాహన, భద్రతన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈవీఎంలపై అవగాహన కల్పించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 36 ఈవీఎంలను అవగాహన కోసం ఇవ్వడం జరుగుతోందని నియోజకవర్గ కేంద్రాలలో వీటిని ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈఆర్వోలు ఏఈఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అవగాహన కోసం ఈవీఎంలను ఎన్నికల కమిషన్ ఒక పర్సెంట్ రేషియోలో ఇవ్వడం జరిగిందని తెలుపుతూ తగిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రాలలో ఈ అర్ ఒ ల పరిధిలో ఈవీఎం యంత్రాలు ఉంచాలని తగిన అధికారులను భద్రతా ఏర్పాట్లు సీసీ కెమెరా మొబైల్ ద్వారా వెళ్ళేటట్లు ఉంటే ఆ వాహనంకు తగిన జాగ్రత్తలు తీసుకొని ఉదయం పంపడం తిరిగి సాయంత్రానికి వచ్చిన తర్వాత సరైన భద్రత

మిగతా 2 లో

### జగనన్న పాల వెల్లువ బిఎంసిని

## ప్రారంభించిన ఎమ్మెల్యే



**బంగారుపాలెం, మేనేజర్‌న్యూస్ :** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సంక్రాంతిపల్లి పంచాయతీ మిట్టపల్లి వద్ద జగనన్న పాలవెల్లువ 2విడత బిఎంసిని స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ బాబు,ఎంపిపి అమరావతి లు ప్రారంభించారు.అమూల్ డైరీ సహకారంతో ప్రభుత్వం డైరీలను ప్రారంభించి పాడి రైతులకు అధిక ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డైరీలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కన్నయ్య యాదవ్,సచివాలయ కన్వీనర్లు టి.పద్మనాభం,లక్ష్మయ్య యాదవ్,కోడి.మొగిలీశ్వర్, నాగరాజ యాదవ్,రుషి నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డెప్ప,పంచాయతీ కార్యదర్శి

మిగతా 2 లో

## ప్రజాసేవలో...
# మరో రాజన్నలా ఈ రాజేష్



అందిస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి 2014లో ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏడవ డివిజన్ ఇన్చార్జిగా నియమించడం జరిగింది. చిత్తూరు నగరంలో ఏడవ డివిజన్లో ఏకగ్రీవంగా కార్పొరేటర్ గా ఎన్నికై డిప్యూటీ మేయర్ గా పదవిని స్వీకరించాడు. ఇతని డివిజన్ పరిధిలో 3000 మంది ఓటర్లు వారి ఇంట్లో కుటుంబ సభ్యునిగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ప్రజలలో పొందాడు. వారి సమస్యలను తెలుసుకోవడం వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేశాడు. ఎలాంటి రాజకీయ వారసత్వం లేకపోయినా తనకంటూ రాజకీయాలలో ప్రత్యేక స్థానాన్ని ప్రజలలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. తండ్రి పద్మనాభ రెడ్డి తల్లి రాధమ్మ వీరి స్వగ్రామం మేలుమాయి గ్రామం గంగవరం మండలం. చిత్తూరు జిల్లా కేంద్రంలో చక్కెర ఫ్యాక్టరీలో చిరు ఉద్యోగిగా ఉన్న

## మొదటి పేజీ తరువాయి

తండ్రి పద్మనాభరెడ్డి రాజకీయంగా ఎలాంటి వారసత్వం లేకపోయినా చిత్తూరు నగరంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. డివిజన్ పరిధిలో రోడ్లు డ్రైనేజీల నిర్మాణం పైప్ లైన్ ఏర్పాటు వీధిలైట్ల అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన ఎంతో కృషి ఉంది. తన డివిజన్ పరిధిలో ఒక కోటి 50 లక్షల కు అభివృద్ధి పనులను చేసి ప్రజలకు వాటిని అందించాడు. సాధారణ స్థాయి నుంచి రాజకీయ వేత్తగా ఎదిగి ప్రజలలో నాలుక లాగా మారాడు.

# యువతా మేలుకో... ఓటు విలువ తెలుసుకో

అందించాలన్నారు. ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోని వారికి అవగాహన కల్పించడం కోసమే ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమం ద్వారా స్ఫూర్తి పొంది 18 సంవత్సరాలు పూర్తయిన వారందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ... ఓటు హక్కు నమోదు కోసం ఈ శనివారం, ఆదివారం ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక ఓటు నమోదు, అభ్యంతరల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బిఎల్వోలు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, తాహసిల్దార్లు మురళీమోహన్, కిరణ్ కుమార్, సీఎంఎం గోపి, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ రామకృష్ణుడు, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలు, ఎన్సీసీ విద్యార్థులు, నగరంలోని వివిధ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్ని నియోజకవర్గాలలో ఈవీఎంలపై
# అవగాహన, భద్రతన కల్పించాలి

కల్పించడం చేయాలని అన్నారు. నియోజకవర్గ కేంద్రాలలో ఉంచే ఈవీఎంలకు సరైన భద్రత ఉపయోగించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళేటట్లు ఉంటే ఆ గ్రామంలో ముందే వారికి సమాచారం ఇవ్వాలని అయితే ఎన్నికల కమిషన్కు ఈవీఎంల అవగాహన గురించి ఇప్పటికే షెడ్యూల్ ఇవ్వడం జరిగిందని ఆ షెడ్యూల్ ప్రకారమే కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ వి ఎం యంత్రాలు అతి సున్నిత మైనవని భద్రత చాలా ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవగాహన కోసం ఈవీఎం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, డి ఆర్ ఓ ఎన్ రాజశేఖర్, నోడల్ అధికారి చంద్రశేఖర నాయుడు లు ప్రారంభించారు.

## జగనన్న పాల వెల్లువ బిఎంసిని
# ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉమాపతి,టెక్నీకల్ ఇంజినీర్ దినేష్,కృష్ణా యాదవ్,బేరిపల్లి వెంకటేష్,పవన్,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా యువత ఉపా అధ్యక్షుడు కొత్తపల్లి మహేంద్ర, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగరాజ, తుంబకుప్పం మంజునాథ్,జిల్లా వైసిపి కార్యదర్శి చందు రాయల్, రఘుపతి రాజు, గుండ్లకట్టమంచి మొగిలిరెడ్డి,సర్పంచులు బాలాజీ,శ్రీనివాసులు, స్థానిక వైసిపి నాయకులు,అమూల్ డైరీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారుల వేదింపులకు విద్యార్థి బలి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని టిటిడి అనుబంధ ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో బి.కామ్ చదువుతున్న విద్యార్థి ఎస్.జితేంద్ర కుమార్ మరణానికి కారణమైన విజిలెన్స్ అధికారులు, ప్రిన్సిపాల్ నారయణమ్మను తక్షణమే అరెస్ట్ చేసి విధుల నుండి తొలగించి మృతిపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా హోలహర్వి మండలం సిరుగాపురం గ్రామానికి చెందిన జితేంద్ర కుమార్ ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో బి.కామ్ (సిఎ) చదువుతున్నడు. గురువారం రాత్రి హాస్టల్‌లో ఉన్న ఫైర్ ఆక్సిడెంట్స్ అత్యవసరాల కోసం ఏర్పాటు చేసిన గ్యాస్ లతో ఆడుకున్నారని అతడిని విజిలెన్స్ అధికారులు అతనిపై దాడి చేసి అతని వద్ద నుంచి బలవంతంగా క్షమాపణ లేఖ వ్రాయించారన్నారు. మనస్థాపం చెందిన విద్యార్థి శనివారం పాకాల రైల్వే స్టేషన్ దగ్గర లో రైలు క్రింద పడి బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. విజిలెన్స్ అధికారులు విద్యార్థులపై తరచూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రిన్సిపాల్ దృష్టి కి తీసుకొని వెళ్ళిన ఏ మాత్రం స్పందించడం లేదని, తక్షణమే నారయణమ్మను పదవి నుండి తొలగించి విచారణ జరిపి విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని గొల్లచీమనపల్లి సచివాలయం పరిధిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే...అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు ను ప్రజలకు వివరించారు.మళ్ళీ జగన్ ను ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరి పైన ఉందన్నారు. జడ్పిటిసి కేశవులు, జె సి ఎస్ కన్వీనర్ కార్తీక్, గంగినాయన పల్లి సర్పంచ్ శంకర్ రెడ్డి, వైయస్సార్సిపి మండల యూత్ ప్రెసిడెంట్ కిషోర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రఘునాథరెడ్డి, భాస్కర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీపీ పాఠశాల కమిటీ చైర్మన్మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు రెడ్డప్ప అభినవ్, ఝాన్సీ నాగభూషణం రెడ్డి సచివాలయ కన్వీనర్లు సర్పంచులు ఉప సర్పంచులు కార్యకర్తలు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** వైద్యాధికారి ఆదేశానుసారము ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా బైరెడ్డిపల్లి బాలుర హైస్కూల్ నందు హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి అవగాహన కల్పిస్తూ ఎయిడ్స్ వ్యాధి అరక్షిత శృంగారం వలన విచ్చలవిడి శృంగారం వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు . వ్యాప్తి దశలు నివారణ మార్గాలు గురించి తెలిపారు ఐసిటిసి సెంటర్ నందు రక్త పరీక్షలు చేయించుకోవాలని సలహాలు తీసుకోవాలని తెలిపారు ప్రతిజ్ఞ చేసి ర్యాలీ చేయడం జరిగినది ఎయిడ్స్ వ్యాధి గురించి చర్చించుకోవాలి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి హెచ్ఐవి రహిత సమాజాన్ని సాధించాలని తెలిపారు. డాక్టర్ శాలిని,హెచ్ఎం విశ్వనాధయ్య , టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా డిఎస్‌డిఓగా సయ్యద్ సాహెబ్



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ (డి ఎస్ డి ఓ) గా సయ్యద్ సాహెబ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సయ్యద్ సాహెబ్ గతంలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిపాలన అధికారిగా ఉండేవారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు ఇకపై క్రీడల శాఖను జిల్లాలో ప్రత్యేక విభాగంగా గతంలో మాదిరిగానే ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. జీవో ఎంఎస్ నెంబర్ 26 ప్రకారం మేరకే ఈ ఉత్తర్వులు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న జారీ చేశారు. గతంలో క్రీడల శాఖ నిర్వహణ సెట్విన్ కు అప్పగించడంతో జిల్లాలోని క్రీడాకారులు కోచ్ లు, ఫిజికల్ డైరెక్టర్లు క్రీడలకు సంబంధించిన అంశాలపై ఎవరిని సంప్రదించాలో అయోమయంగా ఉండేవారు. ఇట్టకేలకు క్రీడల శాఖ నిర్వహణ ఇకపై డిఎస్డివో పర్యవేక్షణలో ఉండటంతో జిల్లాలోని పలువురు కోచ్ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు డీఎస్డీవో సయ్యద్ సాహెబ్ ను కలిసి అభినందనలు తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధిని నివారించాలి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధిని నివారించాలని మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వినయ్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి రొంపిచెర్ల పురవీధులలో ర్యాలీ నిర్వహించి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి నాలుగు విధాలుగా సోకుతుందని అన్నారు. కలుషితమైన సిరంజులు, సూదుల ద్వారా, అసురక్షితమైన రక్త మార్పిడి ద్వారా, అసురక్షితమైన శృంగారం వలన, తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ, ఎమ్ ఎల్ హెచ్ పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ సంస్కృతిపై అవగాహన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఎస్ వి ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పురుషులు ఈ కళాశాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖ పట్టణం సూర్యనారాయణ హిస్టరీ ఆర్కియాలజిస్ట్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్ర సంస్కృతి అనే అంశం పైన విద్యార్థులతో ఉపదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి కళాశాల పూర్వ విద్యార్థి అయన దీన దయాల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్వీ యూనివర్సిటీ హిస్టరీ డిపార్ట్మెంట్ విద్యార్థులకు మంచి హితబోధ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ .మురళి జెకెసి కోఆర్డినేటర్ గంగారాం తెలుగు , ఆంగ్ల విగాదిపతి కళాశాల రిపోర్టర్ సంక్రాంతి రాజేంద్రుడు పరంధాం ఆర్ వెంకటేశ్వర్లు బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో మరకాల కుప్పం గ్రామపంచాయతీ నందు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమాన్ని వెలుగు సి సి లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు సమాన హక్కు కల్పించాలని మహిళల పట్ల మర్యాదగా నేర్చుకోవాలని, మహిళలు ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ చూపాలని తెలిపారు సమాజంలో స్త్రీలను జరిగే అన్యాయాలను అరికట్టాలని మహిళలకు సూచించారు.స్త్రీలు, పురుషుల సమాన హక్కు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని స్త్రీలకు సమాజంలో గౌరవం ఇవ్వాలని ఆయన తెలిపారు. రక్తహీనత, బాలికల విద్య, పలు అంశాలపై అవగాహన కల్పించారు . ప్రతి ఒక్క మహిళలు చదువుకుంటే సమాజంలో ప్రయోజకులు అవుతారని ఆయన తెలిపారు . సమాజంలో పురుషులు సమానంగా స్త్రీలను గౌరవించాలని ఆయన తెలిపారు. సంఘం సభ్యుల ద్వారా స్త్రీల పట్ల అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు . స్త్రీల వ్యతిరేక దినం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ,వెలుగు సిసి లోకనాథరెడ్డి, సంఘమిత్ర సంఘం సభ్యులు ఆశా వర్కర్లు ,మహిళా పోలీస్, ఏఎన్ఎంలు, అంగన్వాడి ఉపాధ్యాయులు ,సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ సమవేశాలు నిర్వహించిన అమర పాఠశాల




**రేణిగుంట, మేజర్‌న్యూస్ :** అమర రాజా విద్యాలయంలో మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గ్లోరీ దేవ ప్రియ. శుక్రవారం రేణిగుంట మండలంలోని కరకంబాడిలో ఉన్న అమర పాఠశాలలో విద్యార్థులకు పార్లమెంట్ సమావేశాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మాక్ పార్లమెంట్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు రాజకీయాల పట్ల అవగాహన కోసం పార్లమెంటరీ సమావేశాలు ఎలా జరుపుతారు ఏ ఏఅంశాలపై ప్రశ్నలు ఉంటాయని తెలపడం కోసం పాఠశాలలో ఈ మాక్ పార్లమెంట్ నిర్వహణ నిర్వహించారు. అమరరాజా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ పార్లమెంట్ సమావేశంలో ప్రతిపక్షాలు అధికారపక్షంపై ప్రశ్నలు వేయడం స్పీకర్ సమాధానాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గ్లోరీ దేవప్రియ మాట్లాడుతూ... పిల్లలు ఎంతో బాధ్యతగా ఈ మాక్ పార్లమెంట్ నిర్వహణను విజయవంతం చేసినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జయంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 6 న కాణిపాకం వరసిద్ధిని హుండీ లెక్కింపు

**ఐరాల, మేజర్‌న్యూస్:**
కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థానమండపంలో ఈనెల 6 వతేది బుధవారం ఉదయం 7 గంటలకు స్వామివారి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు తెలిపారు. కావున ఈకార్య కార్యక్రమానికి ఆలయ అధికార్లు, సిబ్బంది, లు సకాలంలో పాల్గొనాలని వారు కోరారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

**- శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**


ఆకాశదీపం కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద ఆకాశ దీపాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వెలిగించారు, ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు వాణి పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం పాలక మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు శ్రీదేవి ఆలయ అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, వేద పండితులు, అర్చకులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో 24.36 కోట్ల సక్షేమ పథకాలు అందించాం

**- మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్సీ భరత్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులోని సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్..మాట్లాడుతూ. 9వ వార్డులో నాలుగున్నరలలో ప్రజలకు 24.36 కోట్ల రూపాయల సక్షేమ పథకాలు అందించామని అన్నారు. అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలు వైసీపీ జెండాను ఆవిష్కరించారు.రానున్న ఎన్నికలలో భరత్‌ను ఆశీర్వదించి కుప్పం ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ప్రజలకు సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం నువ్వే జగనన్న

**పెనుమూరు, మేజర్ న్యూస్:**
గంగాదరనెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం,సామిరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమంలో జగనన్న ప్రభుత్వంలో అందిన పథకాలను ఎంపీడీఓ నీలకంఠేశ్వర్రెడ్డి సవివరంగా వివరించారు.అనంతరం మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం అభివృద్ధి చెందని విధంగా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆంధ్ర ప్రజల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమైందని వారన్నారు. అదేవిధంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాలకు సంబందించిన డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కన్వీనర్ ఆద్వర్యంలో నాయకులతో కలిసి పదిమంది కార్యకర్తల గృహాలను సందర్శించిన, గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసపూరిత హామీలను ఎండగడుతూ, మన జగనన్న ప్రభుత్వంలో నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ హరికృష్ణ,సర్పంచ్ మురళి మోహన్ రెడ్డి,ఎంపీటీసీ జమున,మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి,యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,ఎస్సీ సెల్‌అధ్యక్షుడుదాము,మండల మహిళా అధ్యక్షురాలు మీనా,నాయకులు రాజారెడ్డి, యతీశ్వర్నా యుడు, నరసింహరెడ్డి, కిరణ్కుమార్రెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు,పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



స్వామి రెడ్డి పల్లి సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకులు,
స్వామి రెడ్డిపల్లి సచివాలయంలో గృహ సారుదులకు కిట్లు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

## కాణిపాకం ధర్మ ప్రచార రాధాన్ని సందర్శించిన ఎపి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి,కమీషనర్



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం, ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమంలో భాగంగా స్వామివారి ప్రచార రథం తాడేపల్లిగూడెం, ఉంగుటూరు మండలం గోపీనాథ పట్నం నందు శుక్రవారం శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కుంబాభిషేకం మహోత్సవ సందర్భంగా ప్రచార రథం పర్యటించడం జరిగింది, స్వామివారి ప్రచారధం ను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కుటుంబ సమేతంగా స్వామివారి ప్రచార రథమును సందర్శించడం జరిగింది, వీరికి స్వామివారి తీర్థ ప్రసాదాలను శేష వస్త్రాలను అందజేసిన ఆలయ అధికారులు, ప్రచార సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, దేవదాయ శాఖ ఏడిసి చంద్రకుమార్, శ్రీశైలం దేవస్థానం ఈ.వో పెద్దిరాజు, తదితరులు కాణిపాకం దేవస్థానం ప్రచార రథము సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ధర్మ ప్రచార పరిషత్ సభ్యులు రాజగోపాల్ చక్రవర్తి, ఇన్ చార్జీ రమేష్, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్య దేశాల మనకొడుకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఓటు హక్కు వినియోగం పై విద్యార్థినీ విద్యార్థులకు పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరి రెవిన్యూ డివిజనల్‌అధికారి సుజనా విచ్చేసి ప్రసంగించారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును కలిగి ఉండాలని అదే ఓటు హక్కును సక్రమంగా వినియోగించి దేశ భవిష్యత్తుకు ఉపయోగపడాలని ఆమె కోరారు. 18 సంవత్సరాల నిండిన విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం క్యాంపు నిర్వహిస్తారని ఇందుకుగాను పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డ్ పదవ తరగతి మార్కు లిస్టును తీసుకురావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య, అధ్యాపకులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్ళీ జగనే సీఎం కావాలి



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం కొల్లాగుంట సచివాలయ పరిధిలో ఆంధ్రకు జగనే ఎందుకు సీఎం కావాలి కార్యక్రమం మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. రాష్ట్రంలో నిరుపేదల కోసం జగనన్న ఇంటి స్థలాలు,అమ్మ ఒడి,డ్వాక్రా రుణ మాఫీ, నాడు నేడు తదితర పథకాలు ప్రవేశపెట్టారన్నారు.అందుకే రాష్ట్ర మరింత అభివృద్ధి కోసం జన సంక్షేమం కోసం మళ్ళీ జగన్ ని గెలిపంచుకోవాలన్నారు. అనంతరం సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల సంబంధించి డిస్ప్లేను ప్రదర్శించారు. జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చందు రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, వెంకటేష్ జె ఎస్ ఎస్ కన్వీనర్ పురంధర్ ఎంపీడీవో మోహన్ మురళి యుపిఆర్డి లక్ష్మీపతి, సర్పంచ్ దీవ్యగాంధీ ఎంపీటీసీ శ్రీనివాసలు వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు సచివాలయం సిబ్బంది. ప్రజలు వాలంటీర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దాం : లోకేష్ రెడ్డి వెల్లడి

**గుడిపాల, మేజర్ న్యూస్:**
స్థానిక సిఎన్ఆర్ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమంలో కళాశాల కరస్పాండెం ట్ లోకేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ లేని సమాజాన్ని నిర్మిద్దామన్నారు. ఈ వ్యాధి అనేది లైంగికంగా సంక్రమించే వ్యాధి కలుషితమైన రక్తం సోకిన ఇంజక్షన్లు పంచుకోవడం ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఇది గర్భం ద్వారా తల్లి నుండి బిడ్డకు వ్యాపిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల యువత జాగ్రత్త పడాలన్నారు. శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం హెచ్ఐవి వైరస్ సోకిన మొదటి వ్యక్తి ఆఫ్రికా ఖండంలో ఉండవచ్చని ఊహించడమైనది అన్నారు. మొదటి ఎయిడ్స్ కేసు 1981 లో అమెరికాలో నమోదయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు రేవతి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్ల పంపిణీ

**గుడిపాల, మేజర్ న్యూస్:**
గుడిపాల మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీ పురుషోత్తమ ఆధ్వర్యంలో వృద్ధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెట్టిన అవ్వ, తాతలకు ,పొద్దున్నే ప్రతి ఇంటి గడపకు వెళ్లి తలుపు తట్టి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవ్వ ,తాతల ముఖాల్లో చిరునవ్వు చూడడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆయన తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను ఇంటి వద్దకే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వచ్చేనెల జనవరి నుండి సంపూర్ణంగా 3000 రూపాయలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, వాలంటరీ రేణు కుమార్, వృద్ధులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో మేము సైతం పాలుపంచుకుంటాం




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలోని మండలంలో ఉన్న ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కార్వేటి నగర్ ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, కత్తిరపల్లిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగము, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్తంగా నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సహకారంతో ఎయిడ్స్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి విద్యార్థుల చేత బాధ్యత కలిగిన పౌరుడిగా ఎయిడ్స్ నివారణలో పాలుపంచుకుంటానని మరియు హెచ్ఐవితో జీవిస్తున్న వారిపట్ల వివక్షత చూపకుండా సేవలందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన జాగ్రత్తలు పాటిస్తూ తమ తమ గ్రామాలలో ఎయిడ్స్ మహమ్మారిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరము అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, కోటేశ్వరరావు, అరుణ, గాయత్రి, హేమారెడ్డి, వైద్యులు భువనేశ్వరి, గోపీనాథ్,వైద్య సిబ్బంది. శిరీష, ఎస్సై దస్తగిరి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ సీ ఎన్ లతా, సుబ్బారావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ బాబు, డాక్టర్ శివరామకృష్ణ,ఎస్ కార్తీక్, లావణ్య, భార్గవి, భోగి ప్రసాద్, స్వామి శివయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గంగాధర నెల్లూరుకు చెందిన దీపక్ కుమార్ సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే యాత్రికులకు పరిసర ప్రాంతాల భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ద్రావిడ వర్శిటిలో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన సదస్సు.. ర్యాలీ





**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యాన ప్రపంచ ఎయిడ్స్ డే ను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు , ఎన్.ఎస్.ఎస్. వాలంటీరులు ప్ల కార్డులతో ఎయిడ్స్ వ్యాధి సోకకుండా వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించే స్లోగన్స్ ప్రదర్శించారు. ద్రావిడ విశ్వవిద్యాలయం మెయిన్ గేటు నుండి ప్రారంభమైన ర్యాలి కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియం వరకు సాగింది. ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిని తగ్గించడం, అవగాహన కలిగించడానికి అందరు కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య టి. అనురాధ రెక్టారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం వుందని తెలియజేసారు. ఇది అంటువ్యాధి కాదని, హెచ్. ఐ. వి పాజిటివ్ వచ్చిందని తెలిసిన వారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య ఏకే. వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ ఒకటిన ఎయిడ్స్ దేను జరుపుకుంటున్నామని అన్ని వ్యాధులకు మందుకనుక్కొన్నారు కాని ఎయిడ్స్ వ్యాధికి మందు లేదన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఈ వ్యాధి సోకిన వారు బాధపడటం మనం చూస్తున్నామని హెచ్.ఐ.వి.సోకిన వారు పరిరక్షణ చర్యలు, తగిన మందులు, ఆహారం తీసుకొని కొంతకాలం జీవించవచ్చన్నారు. ఈ వ్యాధితో ఇప్పటివరకు వేలకోట్లమంది చనిపోయారని భగవంతుడిచ్చిన జీవితాన్ని ఆరోగ్యంగా జీవించాలని విద్యార్థులనుద్దేశించి తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్. కో. ఆర్డినేటరు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యావంతులైన మీరందరు బయట మీ వూర్లో , మీకు కనిపించిన వారికి ఎయిడ్స్ పై అవగాహన కలిగించి ధైర్యం చెప్పాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రపంచ దేశాలు మన దేశ సంస్కృతిని గొప్ప గా కొనియాడతారు. మనల్ని మనం రక్షించుకోడానికి చేసే చర్యల్లో ఉపవాసం ఒకటి. ఇది శరీరాన్ని కాపాడుతుందని అన్నారు. ప్రపంచీకరణలో అనేక అలవాట్లకు లోనై ఆరోగ్యం పాడుచేసుకొంటున్న యువత మేలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామింగు ఆఫీసర్సు ఆచార్య బి. శ్రీనివాసులు, డా. యమ్. హరికృష్ణ, డా. ఎ. కిశోరుకుమార్, డా. టి. శోభ దేవి, డా. బి. కళావతి, డా. జి. శైలమ్మ పలువురు పాల్గొన్నారు.

## నేడు స్విమ్స్ లో నిరంతర వైద్య, విద్య

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

స్విమ్స్ ఫిజియోథెరఫి, నర్సింగ్ కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో నిరంతర వైద్య విద్య కార్యక్రమం జరుగుతుందని మెడికల్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతర వైద్య విద్య కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా? ఆర్.వి.కుమార్, ముఖ్య అతిథిగా డాఎం ఎల్.లక్ష్మి, డీన్- సత్యభామ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ హాజరై ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఐ.ఎం.ఎ. సభ్యులు, వివిధ విభాగాధిపతులు, వైద్య విద్యార్థులు పాల్గొని తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలియజేశారు.

## నేడు రేపు ఓటర్ నమోదుపై ప్రత్యేక శిబిరాలు

**: ఓటర్ నమోదు అధికారి హరిత**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అసెంబ్లీ పరిధిలో కొత్త ఓటర్ల నమోదు, సవరణలుకు నేటి నుంచి రెండు రోజులు పాటు శని, ఆదివారాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 257 పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి కేటాయించిన ప్రాంతాలలో అందుబాటులో ఉంటారన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు సరి చూసుకోవచ్చు అని, ఓటర్ల జాబితాలో పేరు లేనిచో ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ నమోదు చేసుకునేందుకు, మార్పులు చేర్పులు ఉంటే ఫారం 8 ద్వారా చేసుకోవచ్చన్నారు. ఇటీవల ఎవరైనా మృతి చెందిన సంబంధిత కుటుంబ సభ్యులు మరణ జతపరచి ఫారం 7 ద్వారా తొలగించేందుకు బూత్ లెవెల్ అధికారులకు స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని తిరుపతి నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎయిడ్స్ కు చికిత్స లేదు నివారణ ఒక్కటే మార్గం

**పుత్తూరు మేజర్ న్యూస్:** ఎయిడ్స్ కు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్రమ లైంగిక సంబంధాల ద్వారా వాడిన సిరంజిలను మరల వాడడం వలన, రక్తమార్పిడి వలన తదితర వాటి వలన ఎయిడ్స్ వ్యాధి సంభవించే సూచనలు ఉంటాయని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, రెడ్ రిబ్బన్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఎన్సిసి గారి డాక్టర్ ఎం శ్రీనివాసులు, అధ్యాపకులు వెంకట కృష్ణయ్య దేవకి, వాసవి, పద్మావతి, గాయత్రి, వరలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్లు సూర్య బాబు, వసంత కుమార్ మరియు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ బాధితుల పట్ల సోదర భావంతో మెలగాలి-ప్రిన్సిపాల్




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ బాధితుల పట్ల సోదర భావంతో మెలగాలని వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులేదని, నివారణ ఒక్కటే మార్గమని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వాటి నివారణ చర్యలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుణ్ణి ఎన్నుకొందాం



**కుప్పం,మేజర్ న్యూస్ :** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుణ్ణి ఎన్నుకోవాలని ఎమ్మెల్సీ భరత్ సతీమణి శ్రీమతి దుర్గా కోరారు. కుప్పం మున్సిపాలిటీలోని 17 వ వార్డు లో జగనన్నతో జనం – భరత్ అన్న తో మనం కార్యక్రమాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ రంగన్న ఆద్వర్యంలో ,మున్సిపల్ ఛైర్మన్ డా. సుధీర్ గారి సమక్షంలో ఎమ్మెల్సీ భరత్ సతీమణి శ్రీమతి దుర్గా ప్రతి గడపగడపకుపోయి ప్రతి అక్కఅమ్మ కు ప్రతి చెల్లెమ్మకు ప్రతి అవ్వకు పసుపు కుంకుమ, చీరను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మీ బిడ్డ అయిన నా భర్త భరత్ ని గెలిపించాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని, కష్టాల్లో సుఖాల్లో అండగా ఉంటాము ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పం కౌన్సిలర్లు జగదీష్ ,ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమరేషన్, వార్డు సచివాలయం కన్వీనర్లు, పార్టీ ప్రెసిడెంట్లు, వివిధ కమిటీ మెంబర్లు మరియు వివిధ హెూదాలో ఉన్న నాయకులు, అక్క చెల్లెమ్మలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుప్పం ఎమ్మెల్యే గా భరత్ ను గెలిపించుకొని మంత్రిని చేసుకొందాం

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**



**కుప్పం,మేజర్ న్యూస్:** 2024 ఎలక్షన్ లో కుప్పం ఎమ్మెల్యేగా భరత్ ను గెలిపించుకొని మంత్రిని చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపాలిటీ లోని 9 వ వార్డు సంబంధించిన డి. కె. పల్లి సచివాలయం 2 మోడల్ కాలనీ లో ఆంద్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే...కార్యక్రమంను స్థానిక వార్డు కౌన్సిలర్లు వైస్ ఛైర్మన్ హఫీజ్ అధర్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్ , కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై, ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సచివాలయంలో ప్రజల ముందు ప్రదర్శించడం జరిగింది. సచివాలయ అభివృద్ధిలో డిబిటి మరియు నాన్ డిప్యూటీ మొత్తం 24,36,25,514 రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు.ఇది మన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని తెలియజేశారు. ఎమ్మెల్సీ భరత్ నీ రానున్న ఎన్నికల్లో మీ బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ మన స్థానిక ముద్దుబిడ్డ భరత్ మనకు అందుబాటులో ఉండి నిత్యం మనతో మమేకమై అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తారు..ఇటువంటి నాయకుడిని మనము కచ్చితంగా ఎన్నుకోవాలని ఎమ్మెల్యేగా గెలిపించుకొని ..మంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన స్థానిక వార్డు కౌన్సిలర్,వైస్ ఛైర్మన్ హఫీజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ విద్యాసాగర్, కౌన్సిలర్లు రంగన్న, సోము మునిరాజ్,మోహన్ రాం,జగన్, విజయ్,గణపతి,మైనారిటీ అధ్యక్షులు సర్దార్ భాషా, సచివాలయ కన్వీనర్లు, ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్, కో. కన్వీనర్ జయశంకర్, బూత్ లెవల్ ఏజెంట్స్,వైసీపీ లీడర్లు,వివిధహోదాలో ఉన్న నాయకులు, లబ్ధిదారులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 3న జాతీయ స్థాయి సాహింతీ సదస్సు

**పలమనేరు మేజర్ న్యూస్**



ఈనెల 3వ తేదీ ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ప్రముఖ కవి. రచయిత పొనుగోటి కృపాకర్ సాహిత్యంపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి. తులసినాథంనాయుడు తెలిపారు. 50 మంది కవులు, రచయితలు ఈ సదస్సులో ప్రసంగిస్తారన్నారు. తెలుగు భాష, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో తెలిపారు

## ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాది గురించి అవగాహన కలిగి ఉండాలని,నిశబ్దాన్ని చేధించి ఎయిడ్స్ వ్యాది గురించి చర్చించాలి అని అన్నారు.ఎయిడ్స్ వ్యాధి రాకుండా నిరోద్ వాడడం ద్వారా నివారించవచ్చు అని తెలియచేయడం జరిగింది.ఆ రక్షిత సెక్స్ ఎయిడ్స్‌కు మూలం అని తెలియచేయడం జరిగింది.ఎయిడ్స్ వ్యాధి చికిత్స లేదు నివారణ ఒకటే మార్గం అని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ మధుసూదన్,హెడ్ నర్స్ తులసమ్మ.హెల్త్ సూపర్ వైజర్ జయలక్ష్మి,ఆరోగ్య కార్యదర్శిలు ఆశ కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వృద్ధులు, మహిళలు ఫిర్యాదుదారులకు పోలీస్ స్టేషన్ అండగా నిలవాలి

**- హైవే రహదారిపై నిరంతర నిఘా ఉంచి పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలి**
**- నాటు సారా కు సంబంధించిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్, నాకాబంది నిర్వహించాలి**
**- నాగలాపురం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలో - జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి**

**పుత్తూరు, మేజర్ న్యూస్: (నాగలాపురం):**

వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి తిరుపతి జిల్లా లోని నాగలాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ. మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పోలీస్ స్టేషన్ %ూనూ%, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ స్టేషన్ నందు ధీర్గకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేసి, సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి వారి దర్శనార్థం నిత్యం భక్తులు ఇక్కడికి వస్తుంటారని కావున హైవే రహదారుల యందు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్ లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు, బారికేడ్లను, స్టాపర్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. తరచుగా రహదారుల యందు వాహనాల తనిఖీలను నిర్వహించి, ఎర్ర చందనం, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతూ, నేరాలు జరగకుండా నివారించాలన్నారు. నాటు



సారా తయారీకి సంబంధపడిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్, నాకాబంది నిర్వహించాలన్నారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని సదరు గ్రామాలలో విజయవంతంగా అమలు చేస్తూ, పాత నేరస్తులకు అనుమానితులకు తరచుగా కౌన్సిల్లింగ్ నిర్వహించి, ప్రభుత్వం వారు ఏర్పాటు చేస్తున్న పునరావాస సదుపాయాలు అందేటట్లు చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, బీసీలు,డిసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల యందు మద్యపానం సేవించకుండా అరికట్టడానికి నిరంతరం గస్తీ కాచుటకు బ్లూ కోల్ట్స్, బీట్ సిస్టంను బలోపేతం చేసి, మరింత సమర్థవంతంగా పనిచేసి నేర నివారణ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్య గా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి, వారితో మాట్లాడి, వారిని రాజీ చేయించి, ఎటువంటి (గ్రూపు తగాదాలు) నేరం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్న అనంతరం సిబ్బందితో ముచ్చటిస్తూ విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విధుల యందు క్రమశిక్షణతో మానవతా దృక్పథంతో నిక్కచ్చిగా ఉండి, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చి ఫిర్యాదుదారులకు భరోసా ను కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల మహిళా సంరక్షణ కార్యదర్శుల పనితీరును సమీక్షించి, వారితో మాట్లాడుతూ నేటి సమాజంలో గృహ నిర్బంధ మహిళా సంబంధిత విషయాలు, బాలికలు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు పోక్సో చట్టం వంటి విషయాల గురించి సంబంధిత విద్యా సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాల యందు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యవంతులను చేసి, కళాశాల, పాఠశాలలో బాలికల పట్ల ఉపాధ్యాయుల అసభ్య ప్రవర్తన గురించి విద్యార్థులతో మాట్లాడి తెలుసుకొని ఏదైనా అనుకోని సంఘటనలు జరిగి ఉంటే తమ ఎస్.హెచ్.ఓ.కి తెలియపరచాలన్నారు.

ఈ కార్యక్రమంలో పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాస రావు, సీఐ లు చంద్ర శేఖర్ పిళ్ళై, డి.సి.ఆర్.బి, సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ రెడ్డి , ఎస్ఐ ఓబయ్య మరియు నాగలాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగు నీరు రోడ్లపై వదలరాదు

**- సబ్ యూనిట్ అధికారి జయశంకర్**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం టీ వడ్డూరు గ్రామం నందు పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ గ్రామాన్ని ఫ్రైడే డ్రై డే భాగంలో శుక్రవారం తమ సిబ్బందితో కలిసి సందర్శించారు. అందులో భాగంగా గ్రామమునందు మురుగునీరు రోడ్ల పైన వదలడం వలన వీధులన్నీ కలుషితమై మురికి నీటితో అపరిశు భ్రంగా ఉండడము గమనించి మరియు ఇంటి చుట్టుపక్కల మురుగు నీరు ప్రవహించి అపరిశు భ్రంగా ఉంటున్నది ఈ విధంగా ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి అవి అడల్ట్ దోమగా మారి గ్రామంలో మలేరియా చికెన్ గున్యా ఫైలేరియా డింగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తమై ఉండాలన్నారు. వారి వారి గృహములలో నిలువడు మురుగునీరును ఇంకుడు కొయ్యలు తవ్వుకొని వాటి యందు మురుగునీరులు ప్రవహించినట్లు చేసుకోవలన్నారు. అలాగే మురుగునీటి కాలువలలో చెత్తాచెదారం మరియు వ్యర్థమైన ప్లాస్టిక్ పదార్థాలను అందులో వేయకుండా సులభంగా పురుగు నీరు ప్రవహించినట్లు ప్రతి పౌరుడు తన బాధ్యతగా భావించి గ్రామమునందు మురుగునీటి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. అలాగే మంచినీటి నిల్వలు కూడా గ్రామమునందు ఉండకుండా చూడాలని ఇంటి యందు నిల్వ ఉంచు మంచినీటిపై తప్పనిసరిగా మూతలు పెట్టాలని ప్రతి శుక్రవారం నాడు గృహమునందు ఫ్రైడే పాటించాలనన్నారు. ఇది సమాజ బాధ్యత బాధ్యతగా ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి మలేరియా డెంగు లేని టీబద్దూరు గ్రామాన్ని చూడాలని ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది భారతి నవ్య, మరియు ఆశలు గుణవతి, సబితా శివమ్మ, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గంటా శ్రీనివాసరావుకు సోదర స్వాగతం

**- తెలుగుదేశం నేత బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం నేత గంటా శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్లను దర్శనం చేయించారు. దర్శనం అనంతరం ఊరందూరులో సుధీర్ రెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొని కేక్ కట్ చేశారు. పత్రిక సమావేశం నిర్వహించి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు ఆలోచనలలును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి కంచర్ల శ్రీకాంత్, శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టులు, సవరణలు ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**- శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు**



శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సంక్షిప్త సవరణ ఎస్ ఎస్ ఆర్ - 2024లో భాగంగా డిసెంబరు నెల 2 , 3 శనివారం, ఆదివారం లలో స్పెషల్ క్యాంపైన్ డేస్ ను నిర్వహించవలసినదిగా అని శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ కమిషనర్ ఎం రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు, స్పెషల్ క్యాంపైన్ డే స్పెషల్ ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉదయం 10:00 గంటలు నుండి సాయంత్రం 5:00 గంటలు వరకు అందుబాటులో వుండి ఎలక్షన్ క్లెయిములు, ఫారం-6 నూతన ఓటర్ చేర్పులు, ఫారం-7 తొలగింపులు, ఫారం-8 సవరణలు, ఓటును ఒక పోలింగు కేంద్రం నుండి మరియొక పోలింగు కేంద్రం బదిలీ కొరకు నియోజక వర్గం పరిధిలో ఒక నియోజక వర్గం నుండి వేరొక నియోజక వర్గంనకు తీసుకోని బిఎల్ ఓ యాప్ లో నమోదు చేసుకొనేదరు. 168 శ్రీకాళహస్తి నియోజక వర్గంలో 18 సంవత్సరాలు పైబడిన వారందరూ02-12-2023, 03-12-2023 శనివారం, ఆదివారములలో నిర్వహించుచున్న ప్రత్యేక శిబిరంలలో నందు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## మంత్రిచే ఈ నెల 7 న 100 పడకల ఆసుపత్రి ప్రారంభం



**పలమనేరు, మేజర్‌న్యూస్ :** పలమనేరు ప్రజల దశాబ్దాల కలైనా " 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి" ని సుమారు 16 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా నిర్మించిన నేపథ్యంలో ఈ నెల 7వ తేదిన ప్రారంభోత్సవ నేపథ్యంలో ఆసుపత్రి నూతన భవనాలు,అక్కడ జరుగుతున్న సి సి రోడ్డు పనులను ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ శుక్రవారం పరిశీలించారు. సీఎం వైయస్ జగన్ వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పలమనేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల మీద ప్రత్యేకమైన దృష్టి సారించి మెరుగైన వైద్యం ప్రజలకు అందించాలని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి యొక్క నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవ్వుతున్నారు కాబట్టి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పలమనేరు నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున్న హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్హేమంత్ కుమార్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, ముజ్జు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, నాయకులు హైదర్,అధికారులు,డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ప్రజల్లోకి ముమ్మరంగా మినీ మ్యానిఫెస్టో



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మరియు జనసేనల సమన్వయంతో రూపొందించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ముమ్మరంగా తీసుకెళ్ళనున్నట్లు పలమనేరు పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాట్ యాప్ మరియు మినీ మేనిఫెస్టో పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఆర్.బి. సి కుట్టి మరియు ప్రధాన కార్యదర్శి గిరిబాబులు నాయకులకు వివరించడంతో పాటు సందేహాలను నివృత్తి చేశారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో లేని అంశాలను క్షుణ్ణంగా వివరించడంతో పాటు భవిష్యత్ లో చేకూర్చే లబ్ది కొరకు కుటుంబంలోని సభ్యుల వివరాలను ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో రూపొందించిన పత్రాలను వార్డు ఇంచార్జిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, మదన్, మురళి, వీరప్ప, సుధాకర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, అబ్దుల్లా, సురేష్ తదితరులు ఉన్నారు.

# సత్యవేడు నియోజకవర్గం పరిధిలో వార్షిక తనిఖీలు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి తిరుపతి జిల్లా లోని నాగలాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ.మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ,కేసు డైరీ,కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీస్, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ స్టేషన్ నందు ధీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేసి, సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు.నాగలాపురం శ్రీ వేదనారాయణ స్వామి దర్శనార్థం నిత్యం భక్తులు ఇక్కడికి వస్తుంటారు.కావున హైవే రహదారుల యందు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి,ప్రమాదకరమైన మలుపులు,రోడ్ క్రాసింగ్ లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులు,బారికేడ్లను, స్టాపర్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి.తరచుగా రహదారుల యందు వాహనాల తనిఖీలను నిర్వహించి,ఎర్ర చందనం,మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతూ,నేరాలు జరగకుండా



నివారించాలన్నారు.నాటు సారా తయారీకి సంబంధపడిన గ్రామాలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు, కార్డెన్ అండ్ సెర్చ్,నాకాబంది నిర్వహించాలి.ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని సదరు గ్రామాలలో విజయవంతంగా అమలు చేస్తూ,పాత నేరస్తులకు అనుమానితులకు తరచుగా కౌన్సిల్లింగ్ నిర్వహించి, ప్రభుత్వం వారు ఏర్పాటు చేస్తున్న పునరావాస సదుపాయాలు అందేటట్లు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలో ఉన్న కేడీలు, బీసీలు,డిసీలు, పాత నేరస్తులు, అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలి.అలాగే బహిరంగ ప్రదేశాల యందు మద్యపానం సేవించకుండా అరికట్టడానికి నిరంతరం గస్తీ కాచుటకు బ్లూ కోల్ట్స్,బీట్ సిస్టంను బలోపేతం చేసి,మరింత సమర్థవంతంగా పనిచేసి నేర నివారణ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల యొక్క ఫిర్యాదులను స్వీకరించి చిన్న సమస్య గా ఉన్నప్పుడే ఇరుపక్షాలను పిలిపించి,వారితో మాట్లాడి,వారిని రాజీ చేయించి, ఎటువంటి (గ్రూపు తగాదాలు) నేరం జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్న అనంతరం సిబ్బందితో ముచ్చటిస్తూ విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విధుల యందు క్రమశిక్షణతో మానవతా దృకృథంతో నిక్కచ్చిగా ఉండి,స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చి ఫిర్యాదుదారులకు భరోసా ను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు డి.ఎస్.పి శ్రీనివాస రావు,సీఐ లు చంద్రశేఖర్ పిళ్ళై డి.సి.ఆర్.బి.,సీఐ శివ కుమార్ రెడ్డి సత్యవేడు సర్కిల్, ఎస్ఐ ఓబయ్య మరియు నాగలాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఎస్పి కి వరదయ్యపాలెం ఎస్ఐ నాగార్జునరెడ్డి,సత్యవేడు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పోలీస్ పద్ధతిలో స్వాగతం పలికారు.రికార్డుల పరిశీలన అనంతరం మీడియా సమావేశం నిర్వహించి,శాంతి భద్రతల పట్ల,సరిహద్దు ప్రాంతాల భద్రత పట్ల పలు విషయాలు తెలియజేసి,ఏదైనా ఆసంఘటిత శక్తులు పట్ల ఏదైనా సమాచారం అందితే వెంటనే తమకు తెలిజెయాలని సూచించారు.

## ఎయిడ్స్ వ్యాధి నివారణ పద్ధతులపై ర్యాలీ

**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు రూరల్ మండలం మరియు పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని సచివాలయాల డాక్టర్ ప్రశాంతి మరియు డాక్టర్ నిరంజన్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలమనేరు రూరల్ మండలం కూర్మాయి గ్రామపంచాయతీ నందు మరియు పెంగరుగుంట గ్రామపంచాయతీ నందు అదేవిధంగా యుపిఎస్సి పాతపేట మరియు యుపిఎస్సి కాకా తోపు నందు ఎయిడ్స్ వ్యాధి నివారణ పద్ధతుల గురించి ప్రజలకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరిగినది ఈ వ్యాధి నివారణ తప్ప చికిత్స లేని వ్యాధి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సురక్షితము కానీ లైంగిక సంపర్కాలు జరపకూడదని ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మరియు యువతీ యువకులకు అవగాహన కల్పించడం జరిగినది ఈ వ్యాధి చాప కింద నీరులా సమాజంలో పేరుకుపోయే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డిసెంబర్ 1 ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని సుమారు 187 దేశాలు నిర్వహించడం జరుగుతుందని కాబట్టి ఎయిడ్స్ వ్యాధి లేని సమాజాన్ని స్థాపించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సమాజాన్ని ఆరోగ్యకరమైన సమాజంగా మార్చడంలో ప్రజలందరూ భాగస్వాము లెట్ కమ్యూనిటీ లెడ్ అను సందేశం తో ముందుకు పోవాలని అలాగే ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరంజన్ డాక్టర్ ప్రశాంతి సభ్యులు సబ్ యూనిట్ అధికారి జయశంకర్ మరియు ఆరోగ్య సిబ్బంది మధు మాధవి జయంతి కృష్ణవేణి మాధవి మరియు ఆశలు పుర ప్రజలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రాజ్యాధికారం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం - వీసీకే

**కుప్పం, మేజర్ న్యూస్:** రాజ్యాధికారం కోసం బడుగు బలహీన వర్గాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ పేర్కొన్నారు. కుప్పం పట్టణంలోని సుజ్ఞానంద ఆశ్రమంలో శనివారం బీసీ కే పార్టీ ఆధ్వర్యంలో రూల్ ఆంధ్ర సదస్సు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో అధికారం సాధించడానికి మన ఓట్లతో మన ప్రభుత్వం అన్న నినాదంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కాపులు ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.




## ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు : డాక్టర్ అనూష



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

**గుడిపాల, మేజర్‌న్యూస్:**

గుడిపాల మండల కేంద్రంలో నంగమంగళం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష ,యమునా, ప్రియాంక, శ్రీలత, వరలక్ష్మి, రూబీ, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## ఉపేంద్ర గారి అడ్డా మూవీని ఆదరించండి

**తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్:** ఎస్ ఎస్ ఎల్ ఎస్ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న ఉపేంద్ర గారి అడ్డా సినిమాను ఆదరించాలని ప్రేక్షకులు, అభిమాని నాగేంద్ర కుమార్ కోరారు. శుక్రవారం తిరుపతిలోనే గ్రూప్ థియేటర్స్ వద్ద అభిమానులు బాణసంచా పేల్చి సందడి చేశారు. వారు మాట్లాడుతూ ఉపేంద్ర గాడి అడ్డా మూవీ అన్ని అంగులతో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్‌తో ఉంటుందన్నారు.



ప్రతి ఒక్కరు ఈ సినిమా చూసి ఆదరించాలన్నారు. ఈ సినిమాకి డైరెక్టర్ ఆర్యన్ సుభాన్, ప్రొడ్యూసర్గా కంచర్ల అచ్యుత్ రావు, మ్యూజిక్ డైరెక్టర్గా అద్దంకి రామ్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సినిమాతో వచ్చిన డబ్బులతో ఉపకార్ ట్రస్టుకు సేవా కార్యక్రమాల కొరకు ఉపయోగిస్తామన్నారు. అదేవిధంగా కంచర్ల ఉపేంద్ర తో ఒకేసారి ఆరు సినిమాలు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. నాగేంద్ర కుమార్, భావన చిన్నతయి, గోపికృష్ణ, మురళీమోహన్ రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగన్ తోనే సాధ్యం

**: వైయస్సార్ పార్టీ నేత వైయాల కృష్ణారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అరవ కొత్తూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని తెలియజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు మంచి చేయడం అనేది చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సచివాలయం కన్వీనర్ మావిళ్ళపల్లి వెంకటేష్. సర్పంచ్ రజిని. శివ. శంకరయ్య, డివి రమణ, సుబ్రహ్మణ్యం, గిరి .వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, ప్రభాకర్, వయ్యాల మనోహర్ రెడ్డి, గ్రామ వాలంటీర్లు సెక్రటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే శుక్రవారం ఎయిడ్స్ మహమ్మారిపై విద్యార్థులు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే బాలసుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంబంధించి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని ఎయిడ్స్ రహిత సమాజం మన ధ్యేయమని అలాగే విద్యార్థులు అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ మంచి ఆహార అలవాట్ల నియమాలను పాటిస్తే ఆరోగ్యం బాగుంటేనే మనము ఏదైనా సాధించగలమని తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పిఓ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థి దశ ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా ఉత్తమ ఎయిడ్స్ కౌన్సిలర్‌గా వైద్యశాల ఉద్యోగి బాబు




**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని వైద్య విధాన పరిషత్,సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగి డి. బాబు జిల్లా ఉత్తమ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. వివరాలకు సామాజిక ఆరోగ్య కేంద్రం విద్యాధికారి డాక్టర్. శిరీష మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్,సంబంధిత సేవలు,ఐ సి టి సి సేవలు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ, మరియు గత పది సంవత్సరములుగా కొన్ని వేల మందికి హెచ్ఐవి, ఎయిడ్స్ సంబంధిత కౌన్సిలింగ్ సేవలను అందించి, విశేష ప్రతిభను కనబరిచినందుకు జిల్లా అధికారులు జిల్లా హెచ్ ఐ వి,ఎయిడ్స్ ఉత్తమ కౌన్సిలర్‌గా ఎంపిక చేశారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చిత్తూరు జడ్పీ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా న్యాయ సాధకార సంస్థ జనరల్ సెక్రెటరీ జడ్జి డాక్టర్ కరుణ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి చేతులు మీదుగా మోమెంటో,ప్రశంసా పత్రము డి బాబు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భముగా హాస్పిటల్ సిబ్బంది బాబుని అభినందించారు.

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ...

## ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వం ఫేస్ -2 - అభివృద్ధిని చూసి ఆదరించండి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ తీసుకోనున్నట్లు ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచెర్ల మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం ఫేస్-2 కార్యక్రమంను నిర్వహించారు. రొంపిచెర్ల, గానుగచింత గ్రామపంచాయతీల పరిధిలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మండలంలో అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి వైఎస్సార్సీపీని ఆదరించాలని కోరారు. అలాగే గ్రామాల్లో ఇంకా



ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముత్యాలమ్మ గుడి వీధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. దీంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మళ్ళీ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, ఎంపీడీఓ రాజేంద్ర, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు కరీముల్లా, ఖాదర్ బాషా, సుబ్రమణ్యం, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, శ్రీనాథ నాయుడు, అల్లాబక్షు, శ్రీపతి, మహబూబ్ బాషా, మస్తాన్, సైఫుల్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ చేపట్టిన శ్రీరామ కళాశాల విద్యార్థులు

**రేణిగుంట, మేజర్ న్యూస్ :** రేణిగుంట మండలంలోని కరకంబాడి సమీపంలో గల శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో చేపట్టారు. శుక్రవారం శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల




జాతీయ సేవ విభాగం ఉమెన్ ప్రొటెక్షన్ ఉమెన్ ఎంపవర్మెంట్ విద్యార్థులు జిల్లా వైద్య ఆరోగ్య విభాగం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, ర్యాలీని ప్రారంభించారు. తిరుపతి మెటర్నిటీ హాస్పిటల్ నుంచి ప్రారంభమై ఎస్.వి.ఆడిటోరియం వరకు జరిగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఎయిడ్స్ మీద అవగాహన నినాదాలు చేసుకుంటూ పాల్గొన్నారు.అడిగిన వెంటనే తమ విద్యార్థులను పంపించి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిన కాలేజ్ యాజమాన్యంకి ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్రకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ విభాగం ఆఫీసర్ యెస్.చక్రిశ్రీధర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ డా.ఏ.ముని శంకర్ డి.పూర్ణచంద్రరెడ్డి, కన్వీనర్స్ టి.చంద్రకళ, గ్రీష్మ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# చంద్రబాబుకు శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించిన సింగం శెట్టి సుబ్బరామయ్య



**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమల కు విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య శుక్రవారం శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించారు. చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని తిరుమల ఆకిలాంటం వద్ద 101 టెంకాయలు కొట్టి మొక్కుకున్నట్లు సుబ్బరామయ్య తెలిపారు. సుబ్బరామయ్య తో పాటు టిడిపి బీసీ సెల్ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు రుద్రకోటి సదాశివం కూడా ఉన్నారు.

# చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి

**-వైస్ చైర్మన్‌గా చేగు గోవర్ధన్ గుప్తా -ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే చెవిరెడ్డి**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి మార్కెట్ యార్డు చైర్మన్ గా రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచువారిపల్లికి చెందిన కొటాల చంద్రశేఖర్ రెడ్డిని, వైస్ చైర్మన్ గా చంద్రగిరి పట్టణానికి చెందిన చేగు గోవర్ధన్ గుప్తాలను నియమించేందుకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపించారు. చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంగా ఓ వ్యవసాయ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయించిన ఘనత కూడా ఎమ్మెల్యే చెవిరెడ్డికి దక్కుతుంది. ఈ మార్కెట్ యార్డు పరిధిలో చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాలను కలపడంతో పాటు అక్కడి వారికి కూడా డైరెక్టర్లుగా స్థానం కల్పిస్తూ అందరికీ సముచిత న్యాయం కల్పించారు ఎమ్మెల్యే చెవిరెడ్డి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తున్న నాయకులకు సముచిత పదవులు కల్పిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆ పార్టీ నేతల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# 1.8 కోట్ల నిషేధిత సిగరెట్లు పట్టివేత

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** నిషేధిత సిగిరెట్లకు సరైన బిల్లులు లేకుండా రవాణా చేస్తున్న రూ.1 కోటి 80 లక్షలు లక్షల విలువైన సిగరెట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నట్లు తిరుపతి రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కే.ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిజీ కుమార్ విశ్వజిత్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై విజిలెన్స్ అధికారులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన వాహనాన్ని ఆపి తనిఖీలు చేపట్టగా అందులో సుమారు రూ.1,81,38,000 కోట్ల నిషేధత సిగరెట్లు లభించాయి. దీంతో నిషేధిత సిగరెట్లు కలిగిన కంటైనర్, డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని తదుపరి చర్యలు నిమిత్తం వారిని దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ కు అందజేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐలు కే. వెంకట రవి, ఎస్ చంద్రశేఖర్, ఎస్ నాగ సురేష్, డి ఈ ఈ విజయ్ కుమార్ అసిస్టెంట్ రిజిస్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు నమోదు కార్యక్రమంపై డిసెంబర్ 2,3వ తేదీలలో ప్రత్యేక డ్రైవ్ : తహసిల్దార్ గౌరీ శంకర్ రావు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు నమోదు ప్రక్రియపై డిసెంబర్ రెండు,మూడు తేదీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు తిరుపతి జిల్లా వరదయ్యపాలెం తహసిల్దార్ గౌరీ శంకర్ రావు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మండలంలో శనివారం,ఆదివారం రెండు రోజులు పాటు ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు.ఉదయం 10:00 గంటలు నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు అందుబాటులో ఉంటున్న బిఎల్వోలకు కొత్తగా ఓటు నమోదు సంబంధించి అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.కొత్తగా ఓటు నమోదు చేసుకునేవారు ఫారం 6, తొలగింపులు కోసం ఫారం 7, చేర్పులు,సరిచేయుట,ఓటు బదిలీలకు సంబంధించి ఫారం 8 ను పూరించి బిఎల్వోలకు అందించాలన్నారు.మండలంలోని దాదాపు 46 మంది బిఎల్వోలు ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# శివయ్య సేవలో గంటా శ్రీనివాసరావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం నేత మాజీ మంత్రి గంటా శ్రీనివాస్ శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ నేత కొట్టేసాయి వారిని కలిసి సాలువతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, జనసేన నాయకులు కుమార్,మాధవ మహేష్, చిరంజీవి, నవీన్, జనసేన వీరమహిళ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన



ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి పై ప్రతిఒక్కరూకి అవగాహన ఉండాలని, హెచ్ ఐవీ నివారణకు కృషి చేయాలని డాక్టర్ గోవిందయ్య అన్నారు. జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్ నిలయంలో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోవిందయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ డాక్టర్ బి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ ఎం హరిబాబు, కళావతి పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో సుమారు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్ర అన్నదానం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జిత్తు జ్యువెలరీ షోరూం వ్యవస్థాపకులు జేపీ శనక్ రాజ్ 15వ వర్ధంతి వేడుకలు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి నగరంలో వివిధ ప్రాంతాలలోని పేదలకు అన్నదానం, వస్త్ర దానం చేశారు. ఇందులో భాగంగా కపిల్ తీర్థం, అలిపిరి, రుయా హాస్పిటల్ ప్రాంతాలలోని సుమారు 1500 మందికి అన్నదానం చేశారు. ఫుట్ పాత్ లపై ఆదరణ లేని నిరాశ్రయులకు వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. దీనికి ముందు జేపీ శనక్ రాజ్ చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిత్తు జ్యువెలరీ షోరూం అధినేత జితేందర్ మాట్లాడుతూ తన తండ్రి జెపి శనక్ రాజ్ ప్రతి ఏడాది జయంతి, వర్ధంతి రోజున పలు సేవా కార్యక్రమాలతో పేదలకు ఆదరణ కల్పిస్తున్నామన్నారు. తన తండ్రి సేవ దృక్పథాన్ని తాను కొనసాగించడం చాలా సంతృప్తిగా ఉందని తెలిపారు. తన తండ్రి నేర్పిన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ బాలకృష్ణయ్య, వారి కుటుంబ సభ్యులు దేవేందర్, ప్రవీణ్, రాకేష్, రాజేందర్, యువరాజ్, పియూస్, రాజ్ విర్, జస్వ, లీల, కాంత, రాఖీ, సుష్మ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కుప్పం, మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు కుప్పం పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి పిలుపునిస్తూ పట్టకా వీదులలో ర్యాలిగా వెళ్ళి బస్టాండ్ కూడాలో మానవహారాన్ని నిర్వహించారు. ఎయిడ్స్ వలన కలిగే అనర్థాలను మరియు ఎయిడ్స్ నిర్మూల ఆవశ్యకతను నృత్య రూపకంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మరియు భోధన సిబ్బందిని కళాశాల వైస్ చైర్మెన్ సాగర్ రాజ్ మరియు ప్రిన్సిపాల్. సుధారాణి అభినందించారు.



# ఎయిడ్స్ రక్కస్సి తరిమికొట్టండి : హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సమాజంలో ఎయిడ్స్ లేకుండా తరిమికొట్టాలని అందరు దానికి సహకరించాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన జరుపబడే ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వ ఎక్స్ వైద్యకళాశాల, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ లోని ఆరోగ్య పరిశోధన విభాగం కు చెందిన "ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధన విభాగం (ఎం.ఆర్.హెచ్.ఆర్.యు)" మరియు చంద్రగిరి లోని గ్రామీణ వైద్య ఆరోగ్య శిక్షణ కేంద్రం (ఆర్. హెచ్. టి. సి.) ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహింపబడింది. హెచ్ఐవి వైరస్ గురించి, దాని వలన సంక్రమించే ఎయిడ్స్ వ్యాధి గురించి వివరించారు. హెచ్.ఐ.వి. గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన నాలుగు విషయాల గురించి సవివరంగా తెలిపారు. ఈ వైరస్ చాలామందికి సంక్రమించినప్పటికీ అది వారికి తెలియకపోవచ్చు అని అన్నారు. ఎయిడ్స్ ను పూర్తిగా నయం చేయలేకపోయినప్పటికీ, సకాలంలో వ్యాధి నిర్ధారణ, వైద్య సంరక్షణ మరియు చికిత్సతో హెచ్.ఐ.వి. ను నియంత్రించవచ్చు అని అన్నారు. ఆహారం లేదా నీరు




పంచుకొనుట, కరచాలనం చేయుట, ముద్దు పెట్టుకొనుట లేదా కౌగిలించుకొనుట ద్వారా హెచ్.ఐ.వి. వ్యాపించదని తెలిపారు. హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తి యొక్క రక్తం, వీర్యం, యోని స్రావాలు,తల్లి పాలు ద్వారా ఈ వైరస్ ఇతరులకు సంక్రమిస్తుందని వివరించారు. ఈ వైరస్ సోకకుండా ఉండడానికి నైతిక విలువలతో కూడిన జీవనాన్ని గడుపుట, అరక్షిత శృంగారం నివారించడం, కండోమ్స్ వాడుట, కలుషిత సూదులు వాడకపోవడం, కలుషిత రక్తం ఎక్కించకపోవడం, ఈ వైరస్ సోకిన తల్లి నుండి బిడ్డకు వ్యాపించకుండా వైద్యుల చికిత్స మేరకు తగు మందులు వాడుట వంటివి తప్పని సరిగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆర్. హెచ్. టి. సి. నుండి ఎం.ఆర్.హెచ్.ఆర్.యు వరకు ర్యాలీ నిర్వహించి, చంద్రగిరిలోని క్లాక్ టవర్ వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి, ఎయిడ్స్ రహిత సమాజం కొరకు ప్రత్యేక నినాదాలతో ప్రజలలో అవగాహన కలిగించే ప్రయత్నాలు చేశారు. ఈ కార్యక్రమంలో దీనిలో భాగంగా ఎం.ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్తలు డా. జి. వెన్నెల సాహితి మరియు డా. యు.వి. ప్రసాద్‌బీ ఆర్. హెచ్. టి. సి. హెల్త్ ఆఫీసర్ డా. పి. శశికళ, మెడికల్ ఆఫీసర్స్ డా. యుగంధర్, డా. మధుసూదన్, డెంటిస్ట్ డా. రేవతిబీ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కళ్యాణ చక్రవర్తి, చంద్రగిరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డా. వేంకట హరి ప్రసాద్ మరియు సిబ్బంది, ఐ.సి.టి.సి. కౌన్సెలర్ తేజస్విని, ఆర్. హెచ్. టి. సి. సిబ్బంది, ఎం.ఆర్.హెచ్.ఆర్.యు. సిబ్బంది, శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాల పి.జి. విద్యార్థినీ విద్యార్థులు మరియు చంద్రగిరిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎం.పి.హెచ్. డబ్ల్యు. విభాగం జూనియర్ లెక్చరర్ వాసంతి గారి ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణ అందరి బాధ్యత



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపుమేరకు ఎయిడ్స్ నివారణలో సంఘీభావంతో అందరూ భాగస్వామ్యం కావాలని డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. కార్వేటి నగరంలోని జిల్లా విద్యాశిక్షణా సంస్థ డైట్ లోనీ ఆడిటోరియం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన పెంచడానికి 1988 నుండి ప్రతి ఏడాది డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినంగా పాటిస్తున్నామన్నారు ఎయిడ్స్ పై మానవుని పోరాటం చివరి దశకు చేరిందన్నారు. ఒకప్పుడు ఎయిడ్స్ అంటే మరణ వాంగ్మూలం అనేవారు. అయితే నాలుగు దశాబ్దాల్లో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా ఈ వ్యాధిపై విజయం సాధించి చికిత్సలు అందుబాటులోకి తెస్తున్నారని, త్వరలోనే ఎయిడ్స్ వ్యాధి సమూలంగా నివారణ కాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. డైట్ అధ్యాపకులు మాట్లాడుతూ ఇది హెచ్. ఐ.వి.అను వైరస్ వలన వస్తుంది అని, శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గడమే ఈ వ్యాధి ప్రధాన లక్షణం అన్నారు. మంచి ఆహారపు అలవాట్లు ద్వారా ఈ వ్యాధిగ్రస్తులు రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలన్నారు, భావిభారత ఉపాధ్యాయులుగా చాత్రోపాధ్యాయులు సమాజంలో ఎయిడ్స్ పై అవగాహన, నియంత్రణ మార్గాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చాత్రోపాధ్యాయులు వివిధ రకాల ప్లకార్డు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ,ప్రభాకర్ రాజు, చెంగల్ రాజు, నిర్మల, అనిత, వెంకటరమణ, శ్రీనివాసులు రెడ్డి నాగరాజు నాయక్, దేవప్రసాద్‌లు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఫిజియోథెరపీకి కొలిక్వియం అవార్డులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్విమ్స్ యూనివర్సిటీ ఫిజియోథెరఫి విభాగపు వైద్యులకు ఇంటర్నేషనల్ ఫిజియోథెరఫి కొలిక్వియం-2023 అవార్డులు అందుకున్నారు. నవంబర్ 29, నుంచి రెండు రోజులపాటు ఇంటర్నేషనల్ ఫిజియోథెరఫీ కొలిక్వియం-2023 సదస్సును చెన్నైలోని రామచంద్ర ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ ఫిజియోథెరపీ విభాగపు వైద్యులు హాజరై సదస్సులో వివిధ అంశాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. ప్రజెంటేషన్లు కు మొదటి, తృతీయ అవార్డులను తీసుకున్నట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఫిజియోథెరఫి కమ్యూనిటీలోని నిపుణుల మధ్య జరిగిన సమావేశం లో స్విమ్స్ కు సంబంధించిన ఫిజియోథెరఫీ కాలేజీ అధ్యాపకులు డాక్టర్ కామేశ్వరి, రీసెర్చ్ స్కాలర్ ఎం గోవింద నాయక్‌లకు మొదటి, తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఫిజియోథెరఫీ కొలిక్వియం-2023 లో స్విమ్స్ ఫిజియోథెరఫి కాలేజీ విభాగం వారికి అవార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు. వీరిని శుక్రవారం డైరెక్టర్ ఛాంబర్‌లో స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ అభినందించారు.







## వైభవంగా అభయా ఆంజనేయస్వామి మూడవ వార్షిక కుంభాభిషేక మహోత్సవం

ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్: ఎస్ఆర్ పురం మండలం సింధు రాజపురం గ్రామం వద్ద వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం మూడవ వార్షికోత్సవ కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు అని శ్రీ పుండరీక స్వామీజీ తెలిపారు అభయాంజనేయ స్వామి ఆలయం మూడవ వార్షిక కుంబాభిషేకం సందర్భంగా ఆలయాన్ని బెంగళూరు నుంచి వివిధ రకాల పుష్పాలతో ఆలయాన్ని సర్వ సుందరాంగంగా అలంకరించారు అలాగే అభయాంజనేయ స్వామి చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విద్యుత్ కాంతులతో అభయాంజనేయ స్వామిని ఊరేగించారు సింధూ రాజపురం అంబర మహారాజపురం రాఘవరాజపురం రాజులూరు పాపిరెడ్డిపల్లి ఎగువ పాపిరెడ్డిపల్లి గొల్లపల్లి యు యం పురం,గ్రామాలలో కేరళ వాయిద్యాలు కోలాటాలు చెక్కభజనలతో నృత్యాలు చేస్తూ అభయాంజనేయ స్వామిని ఊరేగించారు గ్రామాల్లో భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో , ఆలయ కమిటీ చైర్మన్ బాలాజీ నాయుడు ఆలయ కమిటీ సభ్యులు గొల్లపల్లి సుబ్రహ్మణ్యం నాయుడు రమేష్ నాయుడు మాధవ నాయుడు లక్ష్మీపతి నాయుడు భాస్కర్ ,రము సతీష్, పురుషోత్తం గంగాధర్ సుబ్రమణ్యం ఆనంద్ నాయుడు,ఉమాపతి ,అంజి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయస్వామి విగ్రహం వితరణ





శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి మండలం అంజనేయపురం వద్దనున్న 50 ఏళ్ల అత్యంత పురాతనమైన ఆంజనేయస్వామి ఆలయానికి 90 వేలు విలువ చేసే ఐచన్నర అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని దాత జక్కిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వితరణ చేశారు. ఇటీవల లారీ ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రక్కనున్న ఆంజనేయస్వామి ఆలయం, ఆంజనేయస్వామి విగ్రహం ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కోసం సహకరించాలని ఆంజనేయపురం ప్రజలు కర్నూలుకు చెందిన జక్కిరెడ్డి శ్రీనివాసులురెడ్డిని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు ఆయన స్వామివారి విగ్రహాన్ని తన సొంత సొమ్ము ఖర్చుతో తమిళనాడు నుంచి ప్రత్యేకంగా రూపొందించిన అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టాపనకు పూనుకున్నారు. దాత శ్రీనివాసులురెడ్డి దాతృత్వం పట్ల ఆంజనేయపురం ప్రజలు ఆయనను అభినందించారు.

## న్యాయమే గెలిచింది...

**– చంద్రబాబు దంపతులతో జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్**

తిరుపతి మేజర్ న్యూస్ : నిజం గెలవాలంటూ నారా భువనేశ్వరి చేసిన పోరాటంతో నిజం గెలిచిందన్నారు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. తిరుమలకు విచ్చేసిన చంద్రబాబు దంపతులను శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు దంపతులతో కాసేపు భేటీ అయ్యారు. నిజం గెలవాలంటూ నారా భువనేశ్వరి చేసిన పోరాటం ఫలించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వారికి తెలిపారు.



# అవగాహనతో ఎయిడ్స్ వ్యాధి అంతం



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి దానిపై అపోహాలు సందేహాలను అవగాహన కార్యక్రమాలతో సమర్థవంతంగా అంతం చేయొచ్చని ప్రసూతి ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ ప్రమీల విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిఏ చంద్రశేఖరన్ ఆదేశాలతో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్ లో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసూతి ఆసుపత్రి విభాగాధిపతి డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు తోటి విద్యార్థి, విద్యార్థులతో ఎయిడ్స్ గురించి అప్పుడప్పుడు చర్చించడం వలన ఎయిడ్స్ మీద ఉన్న అపోహాలు సందేహాలను, అవగాహనతో ఎయిడ్స్ పట్ల జాగ్రత్త వహించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలను పరీక్షించేటప్పుడు ఎయిడ్స్ పట్ల వాళ్లకి అవగాహన కల్పించి, వారికి ప్రాథమిక చికిత్స అందిస్తామని తెలిపారు. ఎయిడ్స్ పట్ల సందేహాలు ఉంటే ప్రసూతి ఆసుపత్రిలో కౌన్సిలర్లు, సోషల్ వర్కర్లు అందుబాటులో ఉంటున్నారని వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఎస్వీ వైద్య కళాశాల మైక్రో బయాలజీ విభాగము డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ హోమ్ సైన్స్ విద్యార్థులకు ఎయిడ్స్ పట్ల మైక్రో బయాలజీ ల్యాబ్ లో జరుగుతున్న టెస్టుల గురించి క్లుప్తంగా వివరించారు. వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వైరాలజీ ల్యాబ్ గురించి తెలియజేశారు. రుయా ఆసుపత్రి లోని ఏ ఆర్ టి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల భయభ్రాంతులకు కాకుండా యువత అన్ని విషయాలను చర్చించుకోవడానికి ఏ ఆర్ టీ సెంటర్ లో వైద్యులు, కౌన్సిలర్సు సోషల్ వర్కర్లు రూయలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పిస్తారని, కౌన్సిలింగ్ తో పాటు సూచనలు అందిస్తారని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు ఉచితంగా 8,000 విలువైన మందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఆసుపత్రి ఏ ఆర్టి,సెంటర్ అందిస్తుందని తెలిపారు. ఏ ఆర్ టి సెంటర్ టెక్నికల్ ఆఫీసర్ బాలాజీ, ఎయిడ్స్ పట్ల కొన్ని ముఖ్యమైన స్టాటస్టిక్స్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు గ్రాఫ్ రూపంలో వారి సందేహాలకు జవాబులు ఇచ్చారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అని అన్నారు. హోమ్ సైన్స్ విద్యార్థులు ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలను తొలగించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలి, దానికి కావలసిన సోషల్ ప్రివెంటివ్ మెజర్స్ ,సంబంధించిన పలు ప్రశ్నలు, పలు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ సైన్స్ చెందిన విభాగాధిపతి డాక్టర్ వి.బిందు, ప్రొఫెసర్ ఎం.అరుణ, డాక్టర్ జి.శిరీష, డాక్టర్ అనిత, హోమ్ సైన్స్ విభాగం యు జి పీజీ విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ కు మందు లేదు
## నివారణ ఒక్కటే మార్గం..



**రేణిగుంట మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా తిరుపతికి చెందిన జఫన్యా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఓవిఆర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కలిసి సంయుక్తంగా ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం కొరకు బీఎస్సీ నర్సింగ్ జనరల్ నర్సింగ్ విద్యార్థుల చేత కళాశాల డైరెక్టర్ డా.సి.రమేష్ కుమార్ రెడ్డి ర్యాలీని రేణిగుంటలో నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్స్ డా.వి. విజయభాస్కర యాదవ్ మరియు త్రిపురాదేవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి మొదలై బస్టాండు మీదుగా గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు జరిగినది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,ప్రజలకు అవగాహన కల్పించే విధంగా బ్యానర్లు,ప్లకార్డులను పట్టుకొని స్లోగన్స్తో విద్యార్థులు అధ్యాపకులు చురుకుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదస్సులో నర్సింగ్ ప్రిన్సిపాల్ శ్రీజ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని,ఎయిడ్స్ రోగుల పట్ల సానుభూతి వుండాలని,అంటరాని వారిగా వారిని చూడరాదని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.సి. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమని అందువల్ల ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల ఎఓ డా.ఎం. తంగరాజన్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లను, చెడు మార్గాలను అనుసరించకూడదని ఎయిడ్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఎయిడ్స్ రహిత సమాజము నిర్మించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సదస్సులో రేణిగుంట సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని తరిమి కొట్టేందుకు మనమందరం చేతులు కలుపుదామని, అందరిలోను అవగాహన పెంచుదామని తద్వారా ఎయిడ్స్ లేని సమాజాన్ని చూడాలని అన్నారు.ఈ అవగాహన సదస్సు చాల బాగాచేశారని ఆయన నర్సింగ్ కాలేజి విద్యార్థులు అధ్యాపకులపై ప్రసంశలు కురిపించారు.ఈ సదస్సులో విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమము ద్వారా ప్రజలలో ఎయిడ్స్ పట్ల వున్న అపోహాలను తొలగించి సరైన అవగాహన కల్పించడము జరిగినది.ఇందులో పాల్గొన్న రేణిగుంట సర్పంచ్ కి,జఫన్యా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఓవిఆర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలల అధ్యాపక బృందం మరియు విద్యార్థులకు కళాశాలల కరస్పాండెంట్స్ డా వి. విజయభాస్కర యాదవ్ మరియు త్రిపురాదేవి కృతజ్ఞతలు తెలిపారు.

## గంటా శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతికి విచ్చేసిన ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్య తాజా రాజకీయ పరిణామాలు చర్చకు వచ్చాయి.



## అభయ ఆంజనేయస్వామి విగ్రహం వితరణ

శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీకాళహస్తి మండలం అంజనేయపురం వద్దనున్న 50 ఏళ్ల అత్యంత పురాతనమైనఆంజనేయస్వామి ఆలయానికి 90 వేలు విలువ చేసే ఐదున్నర అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని దాత జక్కిరెడ్డి శ్రీనివాసులురెడ్డి వితరణ చేశారు. ఇటీవల లారీ ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రక్కనున్న ఆంజనేయస్వామి ఆలయం, ఆంజనేయస్వామి విగ్రహం ధ్వంసమైంది. ఈ నేపథ్యంలోఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కోసం సహకరించాలని ఆంజనేయపురం ప్రజలుకర్నూలుకు చెందిన జక్కిరెడ్డి శ్రీనివాసులురెడ్డిని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు ఆయన స్వామివారి విగ్రహాన్ని తన సొంత సొమ్ము ఖర్చుతో తమిళనాడు నుంచి ప్రత్యేకంగా రూపొందించిన అభయ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టాపనకు పూనుకున్నారు. దాత శ్రీనివాసులురెడ్డి దాతృత్వం పట్ల ఆంజనేయపురం ప్రజలు ఆయనను అభినందించారు.

## చంద్రబాబు దంపతులతో రెడ్డివారి గురవారెడ్డి



చంద్రబాబుతో రెడ్డివారి గురవారెడ్డి

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరమ్మతో తెలుగుదేశం పార్టీ నేత రెడ్డి వారి గురవారెడ్డి గురవారెడ్డి కలిసి స్వాగతం పలికారు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం పూర్తి చేసుకుని అమరావతి తిరుగు ప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం నాయకులతో కలిసి వారికి వీడ్కోలు పలికారు

## రూ.1,81,38,000/- ల విలువ కలిగిన నిషేదిత సిగరెట్ల పట్టివేత




**తిరుపతి,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ కుమార్ విశ్వజీత్ ఆదేశముల ప్రకారం తిరుపతి రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె ఈశ్వర రెడ్డి ఆద్వర్యంలో తిరుపతి విజిలెన్స్ అధికారులు తేది 30.11.2023 రాత్రి 10:30 గంటలకు చెన్నై కలకత్తా నేషనల్ హైవే పై దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ దగ్గర వాహనాలను తనికీ చేయుచుండగా నిషేదిత సిగరెట్లను సరైన బిల్లులు లేకుండా అక్రమ రవాణా చేయుచున్న లారీ కంటైనర్ ను గుర్తించటం జరిగినది. సదరు నిషేదిత సిగరెట్ల విలువ సుమారు రూ.1,81,38,000/- (అక్షరాల ఒక కోటి ఎనబై ఒక లక్షా ముప్పై ఎనిమిది వేల రూపాయలు).తదుపరి చర్య నిమిత్తము సదరు కంటైనర్ ను మరియు డ్రైవర్ ను దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ వారికి అప్పగించటం జరిగినది.

## ఉపేంద్ర గాడి అడ్డా అభిమానుల సందడి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ సంస్థ నిర్మాణంలో రూపొందిన ఉపేంద్ర గాడి అడ్డా చిత్రం శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో మిత్రులు అభిమానులు బాణా సంచాలూ కాల్చి డప్పులతో థియేటర్ వద్ద సందడి చేశారు. ఈ సందర్భంగా మీడియాతో అభిమానులు మాట్లాడుతూ ఆర్యన్ సుభాన్ దర్శకత్వంలో కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి క్రిష్ణ హీరోయిన్ గా,కంచర్ల అచ్యుతరావు నిర్మాతగా నిర్మించిన ఉషేంద్ర గాడి అడ్డా చలన చిత్రం నేడు అన్ని ప్రాంతాలలో విడుదల చేశారని తెలిపారు. ఈ చిత్రంలోని హీరోకు 6 సినిమాలు నిర్మాణం జరుగుతున్నాయని, ఈ చిత్రంలో హీరో తన సంపాదనతో అనాథలకు సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.ఈ చిత్రాన్ని ప్రజలందరూ అందరు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ వి నాణేంద్రకమార్, భావన చిన్నతయి, గోపికృష్ణ, మురళీమొహన్ రెడ్డి, కిరణ్ పాల్మొన్నారు.

# మహిళల సమిష్టితత్వమే ఆదాయాభివృద్ధికి మూలాధారం..

### – డిఅర్డీఏ పిడి తులసి...



**పెనుమూరు, మేజర్ న్యూస్ :** మహిళల సమిష్టి తత్వమే ఆదాయాభివృద్ధికి మూలాధారము అని చిత్తూరు జిల్లా డి అర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఎం కే తులసి ఉద్ఘాటించారు. శుక్రవారం ఉదయం పేనుమురు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత మహిళా మార్ట్ ఏ డు నెలల కాలంలో వ్యాపార పరంగా రెండు కోట్ల టర్నోవర్ సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మండల మహిళా సమాఖ్య సిబ్బంది ని,ఎం ఎస్ ఈసీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుమూరు చేయూత మహిళా మార్ట్ ప్రభుత్వ సహకారం తో ఏర్పాటు చేసినప్పటికీ మహిళా మార్ట్ లో పెట్టుబడి సుమారు ఇరవై ఏ డు లక్షల రూపాయలు మహిళా సంఘాల లోని సభ్యులు తమ వాటా ధనం గా ప్రతి మహిళా చెల్లించి యాజమాన్య హెూదా పొందా రని తెలిపారు. మార్ట్ ఆర్థిక లావాదేవీలు మహిళలే పారదర్శకంగా నిర్వహిస్తూ వ్యాపార మెళకువలను అందిపుచ్చు



కోవడం అభినందన కారణమన్నారు.ఇప్పటికే పది లక్షల రూపాయల వరకు లాభాన్ని ఆర్జించారని తెలిపారు.తద్వారా మార్కెట్ లో నాణ్యమైన వస్తువులను తమ ఇంటికి తెచ్చుకోవడమే కాకుండా వ్యక్తిగతం గా తాము పెట్టిన పెట్టుబడి కి సమిష్టి గా లాభాలను పొందుతూ తమ ఇళ్లలో అవసరమైన నిత్యావసర వస్తువుల పై స్పష్టతను ఏర్పరుచుకొని సంతృప్తిని పొందు తున్నారని తెలిపారు. అనంతరం మండల మహిళా సమాఖ్య పరిధిలోని మార్ట్ అభివృద్ధికి కి కృషి చేస్తున్న వి వో ఏ లకు, సిసి లకు,మండల సమాఖ్య కార్య నిర్వాహక సభ్యులైన గ్రామ సమాఖ్య ల ప్రెసిడెంట్ లకు ,మార్ట్ సిబ్బంది కి మెమెంటో లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నీల కంటేశ్వర రెడ్డి, డి పిఎం లు వెంకటేష్, రవి కుమార్, మండల సమాఖ్య ఏ పిఎం పేట హరి కృష్ణ రెడ్డి,బ్యాంక్ లింకేజ్ ,జెండర్ ఏ పిఎం లు నాగేశ్వర రావు,అనురాధ, మండల పరిధి లోని బ్యాంక్ మేనేజర్లు శివ కుమార్,తేజ,పోలవరం,బందపల్లి ఎస్ జి బి మేనేజర్లు, సీసి లు మురళి,యుగంధర్,రోజా, మోహన్,అకౌంటెంట్ మంజుల, ఐబి వల్లి,మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మాధవి,సరస్వతి,భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజంలో భాగస్వాములు కండి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ అనేది ప్రమాదకరమైనది దీని ఫలితంగా అవగాహన లోపంతో దాని బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, ఎయిడ్స్ పట్ల అవగాహనతో దాన్ని అరికట్టేందుకు ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా ఏపీ స్నాక్స్ వారి ఆదేశాలు తో జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో ఎయిడ్స్ అవగాహన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి డాక్టర్ అరుణ సులు వచ్చిన దేవి ఎయిడ్స్ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా






వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి స్విమ్స్ సర్కిల్ మీదుగా ఎస్వి మెడికల్ కళాశాల వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్వీ మెడికల్ కాలేజీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్వి మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. డాక్టర్ హంస వర్ధిని సహకారంతో పౌష్టికాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ ఈ ఏడాది నినాదం అయినా సంఘాలను నడిపించనివ్వండి అని తెలియజేస్తూ హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి సంఘీభావం పలికారు. హెచ్ఐవి సోకిన వారు క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇచ్చే మందులను వాడాలని సూచించారు. డాక్టర్ అరుణ చులోచన దేవి మాట్లాడుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ద్వారా జిల్లాలో అమలవుతున్న సేవలను గురించి వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా చేస్తారని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. . ఈ కార్యక్రమంలో ప్రసూతి ఆస్పత్రి వైద్య అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రవి ప్రభు, మెటర్నిటి సూపర్డెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ శాంతి కుమారి, డాక్టర్ సుధారాణి, డాక్టర్ తేజ, డాక్టర్ నీలిమ, లలిత, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు, ప్రభుత్వ ప్రైవేటు స్కూల్ కాలేజీ విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

కంద్రిగ మేజర్ న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల నందు ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.హ్యూమన్ ఇమ్యూనో వైరస్(%ఎ×ఎ%)ద్వారా ఈ యాకక్విరెడ్ ఇమ్యూనో డిఫెసిన్సీ సింద్రాం (%యా×ణూ%) వ్యాధి కలుషిత రక్త మార్పిడి ద్వారా, శుభ్రం చేయని సిరంజుల ద్వారా, ఒకరు వాడిన బ్లేడ్ లు వాడటం ద్వారా, సురక్షతం కానీ లైంగిక సంపర్కాల ద్వారా, ఒకే నీడిల్ పై పలువురు మాదక ద్రవ్యాలు వాడటం ద్వారా ఈ జబ్బు ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, దోమకాటు, ఆలింగనం కరాచలనం ద్వారా వ్యాపించదు. తల్లి గర్భం నుండి బిడ్డకు సంక్రమించవచ్చు. వీటిని అవగాహన చేసుకొని మంచి అలవాట్లతో, పరీక్ష చేసిన బ్లడ్ ఎక్కించడం, మాదక ద్రవ్యాలకు దూరంగ ఉండటం, సురక్షిత లైంగిక




పద్ధతులు పాటించటం మొదలైన చర్యలు ద్వారా ఎయిడ్స్ పారద్రోల వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ దివాకర్ , వెంకటేశు లు ప్రిన్సిపాల్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ యాదవ్‌కు పసుపు చొక్కా అందజేసిన చంద్రబాబు

**- చంద్రబాబు సూచనలతో నల్ల చొక్కాను విడచిన నరసింహ యాదవ్ - ఇకపై పసుపు చొక్కాతో కార్యక్రమాలలో పాల్గొననున్న నరసింహ యాదవ్**



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నాయకులు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారు. చంద్రబాబును జైలుకు పంపిన నాటి నుండి నిరసనగా నరసింహ యాదవ్ నల్ల చొక్కా తోనే తిరుపతి పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టడం పాల్గొనడం జరిగింది. నెల రోజుల క్రితం చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరైనప్పటికీ తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన చంద్రబాబు చేతుల మీదుగా పసుపు చుక్కను అందుకున్నారు. వెంటనే నరసింహ యాదవ్ నల్ల చొక్కా ను విడచి నిరసనను విరమించి పసుపు చొక్కా ను ధరించి అనంతరం చంద్రబాబుతో కలిసి ఫోటో దిగారు. ఇకపై పసుపు చొక్కా తోనే దైనందిన కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటానని నరసింహా యాదవ్ తెలిపారు. చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన నాటి నుండి సుమారు 65 రోజులకు పైగా నల్ల చొక్కా తోనే పార్టీ కార్యక్రమాలలో అక్రమ అరెస్టుకు నిరసిస్తూనే పాల్గొన్నారు. ఎట్టకేలకు చంద్రబాబు సూచనలతో పసుపు చొక్కాలో నరసింహ యాదవ్ కనపడనున్నారు.

## శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో ఆక్టోపస్ మాక్ డ్రిల్

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో శుక్రవారం ఆక్టోపస్ దళం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు చొరబడినప్పుడు ఎలా ఎదుర్కోవాలి, భక్తులను ఎలా రక్షించాలి అనే విషయాలను మాక్ డ్రిల్ ద్వారా చేసి చూపారు. ఆక్టోపస్ దళాలు రాష్ట్రంలోని వివిధ ప్రముఖ స్థలాలు, ఆలయాలు, ప్రభుత్వరంగ సంస్థల్లో ఏటా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆక్టోపస్ ఎస్పీ బి.రవిచంద్రన్ పర్యవేక్షణలో డి.ఎస్.పి బి.కృష్ణ ఆధ్వర్యంలో శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రదాడి జరిగినప్పుడు ఎలా వ్యవహరించాలనే అంశంపై ఆలయ సిబ్బందికి, సివిల్ పోలీసులకు, రిజర్వు పోలీసులకు, వైద్య సిబ్బందికి క్షుణ్ణంగా వివరించారు. ఈ ఆపరేషన్‌లో ఆలయం ఏఈవో ముని కృష్ణారెడ్డి, ఎవిఎస్వో నారాయణ, వీఐ వెంకటరమణారెడ్డి, సూపరింటెండెంట్లు నాగరాజు, మోహన్, ఏఈ మురళీమోహన్, ఆక్టోపస్ ఇన్స్పెక్టర్లు రాంబాబు, కేవీఎస్ రామకృష్ణ, ఎం.రవిబాబు, శివారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సోమిరెడ్డిని సన్మానించిన పులిగోరు

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుమలలో శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి శుక్రవారం శాలువతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు పులిగోరు మురళీకృష్ణ రెడ్డి తిరుమలలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈయన వెంట మాజీ కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య కూడా ఉన్నారు.



# అపోహలు తొలగిద్దాం.... అవగాహన పెంచుకుందాం...




**గంగవరం, మేజర్ న్యూస్:**
ఎయిడ్స్ వ్యాధి పట్ల అపోహలు తొలగిద్దాం.. అవగాహన పెంచుకుందామని మదర్ థెరిసా కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని మదర్ థేరిసా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించడానికి శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. ఇందులో కళాశాల వాలంటీర్లతోపాటు కళాశాల అధ్యాపకులు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని డాక్టర్ శ్రీనివాసులు మరియు డాక్టర్ లహరి పాల్గొన్నారని కళాశాల కరస్పాండెంట్ రవీంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జాతిని వణికిస్తున్న ప్రాణాంతక వ్యాధుల్లో ఎయిడ్స్ కూడా ఒకటి. కొన్ని సంవత్సరాల క్రితం నుంచి ఈ వ్యాధికి మందు కొనుకునేందుకు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న ఇప్పటికీ ఎలాంటి ఫలితం కనబడలేదు. అలాగని హెచ్ఐవి ఏమీ అంటువ్యాధి కాదు ఈ వ్యాధి కేవలం కొన్ని మార్గాల ద్వారా మాత్రమే ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కానీ కొందరు ఎయిడ్స్ హెచ్ఐవి లపై అపోహలు కారణంగా ఈ రోజుల్లో కూడా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తూ వారిని దూరం పెడుతూ ఉంటారు. ఇవే కాదు మన సమాజంలో హెచ్ఐవి గురించిఎన్నో అపోహాలు ఉన్నాయి.వాటిని తొలగిస్తూ వ్యాధి గురించి అందరికీ పూర్తి అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి డిసెంబరు ఒకటిని ప్రపంచ ఎయిడ్స్ దినంగా ప్రకటించింది. ఈ ఏడాది అసమానతలు నిర్మూలిద్దాం.. ఎయిడ్స్ ని అంతం చేద్దాం.. మహమ్మారులను తుదముట్టిద్దాం.. అనే నినాదంతో ఈ వ్యాధిపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తుంది. ఈ సందర్భంగా ఎయిడ్స్ హెచ్ఐవి వ్యాధిపట్ల ఉన్న కొన్ని అపోహల గురించి తెలుసుకొని మరింత అవగాహన పెంచుకునే ప్రయత్నం చేద్దాం అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుసుమారు 75 మంది గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు మరియు సిబ్బందితో కలిసి గంగవరం పురవీధుల్లో ర్యాలీ జరిపారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ శ్రీనివాసులు ప్రసంగిస్తూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలని వ్యాధి పట్లఎవరు అధైర్య పడరాదని,అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు మరియు హాస్పిటల్స్ సిబ్బందితో పాటు గ్రామస్తులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం ఆర్ సునీల్, కళాశాల ప్రిన్సిపాల్ డా లక్ష్మీ కాంత్ రెడ్డి, డైరెక్టర్ డా రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# నా బిడ్డను ఆదరించండి

**- గడపగడపలో చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి**



**తిరుపతి కార్పొరేషన్, మెజర్‌న్యూస్:**
రానున్న ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపుకి కృషి చేయాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. కులం, మతం, పార్టీ, వర్గం అనే తేడాలు లేకుండా జగనన్న సంక్షేమలును అందించి, అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తుడా నుంచి కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు పెట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తమ బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిపించాలన్న ఆమె అభ్యర్థించగా.. తామంతా చెవిరెడ్డి కుటుంబానికి అండగా నిలిచి మోహిత్ రెడ్డిని గెలిపించుకుంటామని భరోసా ఇచ్చారు. పుదిపట్ల గ్రామంలోని అరుణకాలనీ, రజకుల కాలనీ, బ్యాంకు కాలనీలలో శుక్రవారం గడప గడపలో చెవిరెడ్డి లక్ష్మీ పాల్గొన్నారు. ప్రతి గడపలో ఆమెను ఆత్మీయంగా పలుకరించి హారతులతో ఘన స్వాగతం పలికారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుంటూ ఆయన కుమారున్ని తప్పకుండా ఆదరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో కనిపించిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా ? లేదా ? తెలుసుకుని తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ప్రధానంగా పుదిపట్ల గ్రామంలో తుడా నిధులతో మంజూరు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సిమెంటు రోడ్లు వంటి వాటిని అక్కడి గ్రామస్తులకు గుర్తు చేశారు. పలు చోట్ల మహిళలు చెవిరెడ్డి లక్ష్మీతో మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఎవ్వరికి కష్టం వచ్చినా ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా ఆదుకునేందుకు పరుగెత్తుకు వచ్చే చెవిరెడ్డి లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా తమకు దొరకడం అదృష్టమంటూ తప్పకుండా ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని ఆదరిస్తామనడంతో ఆమె వెంట వచ్చిన వారిలో సంతోషం నిండుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

**- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**
**- లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్‌లు అందజేత**



**పాకాల, మేజర్ న్యూస్:**
కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను చేపట్టిందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈ యాత్రలో ప్రతిబింబిస్తున్నాయని వివరించారు. కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో శుక్రవారం పాకాల వేదికగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు గ్రామస్థాయికి చేరాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర పథకాలు సమర్థవంతంగా అందుతున్నాయని వెల్లడించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోందన్నారు. అనంతరం అధికారులు మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమం రూపొందిందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు డ్రోన్‌ల కార్యకలాపాలను విశదీకరించారు. వైఎస్ఆర్సీపీ నాయకులు నంగా పద్మజా రెడ్డి సర్పంచ్ కస్తూరి నంగా నరేష్ రెడ్డి పంచాయతీ ఈవో ప్రభుత్వ అధికారులు మరియు బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బాబు మండల అధ్యక్షులు బ్రహ్మ మండల ఉపాధ్యక్షులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ ప్రాణాంతకం కాదు, నివారణ సాధ్యం

**- ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకం కాదని మందులతో వ్యాధిని నియంత్రించుకోవడంతోపాటు నివారణకు అవకాశం ఉందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు ఉచిత మందులు, పౌష్టికాహారంతో పాటు నూతన వస్త్రాలను ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చులకనగా చూడరాదని వారికి మనోధైర్యాన్ని ఇవ్వడంతో పాటు సమాజంలో సముచితస్థానం కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

